COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 11 మార్చి, 2023.

# పంచాయతీలపై విద్యుత్ భారం వేయొద్దు
# సిపిఐ(యం) డిమాండ్

పంచాయతీలకు నిధులివ్వకుండా ఎండగట్టడమేకాకుండా ఉన్న నిధులను కూడా విద్యుత్ బిల్లులకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల జారీచేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికే దారి మళ్ళించిన నిధులను కూడా పంచాయతీలకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నది.

గ్రామపంచాయతీలకు చెందాల్సిన 14, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.1244 కోట్లను మినహాయించుకుంది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోవడమే కాక చిన్నపాటి పనులు కూడా చేయలేని దుస్థితిలోకి పంచాయతీలు వెళ్లాయి. దీనిపై సర్పంచులు కొద్దికాలంగా ఆందోళనలు చేస్తున్నా వారి అభిప్రాయాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి కనీసం పరిగణనలోకి కూడా తీసుకోకపోవడం సరైంది కాదు. పైగా ఉన్న కొద్దిపాటి నిధులనూ విద్యుత్ బకాయిల కింద జమచేయాలని ఆదేశించడం గర్హనీయం. ఆర్థిక సంఘం నిధులు ఇచ్చేందుకు సర్పంచులు అంగీకరించకపోవడంతో ఏ నిధులు ఉంటే ఆ నిధులు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వడం పంచాయతీల పీక నులమడం తప్ప మరొకటి కాదు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో చెక్‌పవర్ ఉన్న ఏకైక ప్రజాప్రతినిధి సర్పంచి మాత్రమే. వారి హక్కులనూ కాలరాయడం ఏమాత్రమూ సమంజసం కాదు. నిధుల వినియోగానికి సర్పంచుల సంతకం తప్పనిసరి కావడంతో వారిని పక్కనబెట్టి అధికారుల ద్వారా వ్యవహారం నడిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలి. ఇప్పటికే జమచేసుకున్న నిధులను తిరిగి పంచాయతీలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి